www.suryaa.com
# సూర్య
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 12 నవంబర్ 2024 | పేజీలు 8

## పుణ్యస్నానాలకు అసౌకర్యం కలగకూడదు

- వైద్య శిబిరాలు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయండి - బీచ్ వద్ద ఏర్పాట్లు పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సముద్ర పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్, బీచ్ ఏర్పాట్లపై ఓవరాల్ ఇన్చార్జి అధికారి గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్,

మిగతా 2లో

## భారత రత్న ఆజాద్ సేవలు అనిర్వచనీయం



- విద్యారంగానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తి
- మైనార్టీల సంక్షేమానికి ఏటా రూ. 365 కోట్ల ఖర్చు
- మైనార్టీల సంక్షేమానికి ఆద్యులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు
- 2014-24 వరకు 14 లక్షల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్. డీ ఫరూక్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మైనార్టీల అభివృద్ధికి భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన మార్గంలో మనం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్. డీ ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రత్న అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగం, మైనార్టీ సంక్షేమానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం

2



## ఆత్మలతో మాట్లాడి.. అడ్డగోలు నిర్ణయాలు

- గత ప్రభుత్వంలో పబ్లిసిటీ ఎక్కువ... పని తక్కువ
- ఫీజు రీఎంబర్స్ మెంట్‌తో సహా 6,500 కోట్ల బకాయిలు పెట్టారు
- స్కూళ్లలో 4లక్షల విద్యార్థుల తగ్గుదల
- కెజి టు పిజి విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తాం
- 5ఏళ్లలో ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దుతాం
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్

వివరాలు 7లో...

## జనరంజకంగా బడ్జెట్

పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మహాకూటమి ప్రభుత్వం జనరంజకంగా బడ్జెట్

మిగతా 2లో...

అనుమానితుల కదలికలపై..

## పూర్తి నిఘా



- దొంగతనాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించాం
- బైక్ దొంగతనం కేసులలో నిందితుడిని అరెస్ట్ చేశాం
- సుమారు 10 లక్షల రూపాయల విలువైన 20 బైకులు స్వాధీనం
- చాకచక్యంగా పట్టుకున్న
- కృష్ణలంక పోలీసులకు అభినందనలు
- దక్షిణ ఏసీపీ యు.బంగారు రాజు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న దొంగతనాలను నివారించడంలో పోలిస్‌కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, డీసీపీ గౌతమిషాలి ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ ఏసీపీ యు.బంగారు రాజు తెలిపారు.

మిగతా 2లో

## పద్ధతి మార్చుకోండి..



పాఠశాల దుస్థితి గురించి విద్యార్థినిని అడిగి తెలుసుకుంటున్న అధికార బృందం

**పామర్రు నవంబర్ 11 మేజర్ న్యూస్ :** గుడివాడ రూరల్ మండలం మోటూరు గురుకుల పాఠశాలలో విద్యార్థినిల దుస్థితిపై సోమవారం అధికారుల బృందం తనిఖీ నిర్వహించింది. ఆదివారం పాఠశా లలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పలువురు అక్కడ పరిస్థితులపై తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ విషయాలు సోషల్ మీడియాలో ప్రసారం కావడంతో స్పందించిన అధికారులు హుటాహుటిన సోమవారం తనిఖీలు

2లో..

- లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవు
- గురుకుల పాఠశాల సిబ్బంది తీరుపై అధికారుల బృందం తీవ్ర ఆగ్రహం
- సోషల్ మీడియా పోస్ట్‌కు స్పందించిన అధికారులు
- హుటాహుటిన సోమవారం తనిఖీలు జరిపిన అధికారులు
- పరిస్థితులను చూసి ఆశ్చర్యపోయిన బృందం

(మొదటిపేజీ తరువాయి)

## పుణ్యస్నానాలకు అసౌకర్యం కలగకూడదు

జిల్లా ఎస్పీ సోమవారం మంగినపూడి బీచ్ సందర్శించి బీచ్ వద్ద చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులతో కలిసి పరిశీలించి ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. జెసి అధికారులతో మాట్లాడుతూ బీచ్ వద్ద, దత్తాశ్రమం వద్ద రెండు చోట్ల వైద్య శిబిరాలు, హెల్ప్ డెస్కులు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు జేసి సూచించారు. బీచ్ వద్ద అవసరమైన లైటింగ్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పుణ్యస్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా మత్స్యశాఖ అవసరమైన పడవలు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. సముద్ర ఆటుపోటులకు ఎవరు లోతుకు వెళ్లకుండా రోప్ లేదా బ్యారికేడింగ్ ఏర్పాటు చేసి, వీటిని దాటి వెళ్లకుండా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక శకటం సిద్ధంగా ఉంచాలన్నారు. బీచ్ వద్ద శానిటేషన్ వర్కర్స్ ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉంచాలని, దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని, పిల్లలకు పాలు అందించేందుకు, ప్రసాదం అందించేందుకు కౌంటర్స్ ఏర్పాటు చేయాలని, పిల్లలు తప్పిపోకుండా టాగ్స్ వేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలన్నారు. ఈనెల 13వ తేదీ ఉదయం బీచ్ వద్ద ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తారని, ఈలోగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ బీచ్ వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా బస్సులు, ఆటోలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ లకు వేరు వేరుగా పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర పుణ్య స్నానాల భక్తులకు మైకుల ద్వారా తగిన జాగ్రత్తలు, హెచ్చరికలు ఎప్పటికప్పుడు జారీ చేస్తూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కే స్వాతి, డిపిఓ జే అరుణ, డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాని, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె. గీతాబాయి, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, ఎక్సైజ్ సూపర్నెంట్ జి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జనరంజకంగా బడ్జెట్

ప్రవేశపెట్టిందని అన్నారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్‌లో రూ.2,94,427.25 కోట్లతో 2024-25 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.18,497 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.39,007కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.4,376కోట్లు, మహిళ, శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖకు రూ.8,495 కోట్లు, పర్యావరణం అటవీ శాఖకు, రూ.687 కోట్లు నైపుణ్యాభివృద్ధి శాఖకు రూ.1,215 కోట్లు, యువజన, పర్యాటక శాఖకు 322 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326, ఆరోగ్య రంగానికి రూ.18,421, పంచాయతీరాజ్ శాఖకు రూ.16,739, పట్టణాభివృద్ధికి రూ.11,490, గృహ నిర్మాణానికి రూ.4,012 కోట్లు, జల వనరుల శాఖకు రూ.16,705 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు, ఇంధన రంగానికి రూ.8,207కోట్లు, రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు, రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు, భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు, విత్తనాల పంపిణీకి రూ.240 కోట్లు, ఎరువుల సరఫరాకు రూ.40కోట్లు, పొలం పిలుస్తోందికి రూ.11.31 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.422.96కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# భారత రత్న ఆజాద్ సేవలు అనిర్వచనీయం

(మొదటిపేజీ తరువాయి)




ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్స వంగా జరుపుకుంటున్నామన్నారు. ముస్లింల అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుల్హన్, రంజాన్ తోఫా తదితరమైన పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉర్దూను సెకండ్ లాంగ్వేజ్‌గా గుర్తించి, రోషిణీ పథకం క్రింద ఉర్దూ పాఠశాలలను ఎక్కువగా స్థాపించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 200 ఎకరాల్లో హైద్రాబాద్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీని స్థాపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేనన్నారు. 2015 లో కర్నూలు లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ, కడపలో హజ్ హౌస్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఆరోజుల్లోనే అల్ప సంఖ్యాకు లైన మైనార్టీల అభివృద్ధికి నిరుద్యోగుల ఉపాధికి దుఖాన్, మకాన్ పథకం క్రింద సబ్సిడీ పై రుణాలను అందించి ఉపాధి కల్పించామన్నారు. రాష్ట్రంలోని మౌజమ్స్, పాస్టర్లకు ఇచ్చే పారితోషికం నిధులను త్వరలోనే విడుదల చేయను న్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి, విద్యా పరంగా సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా ఉపాధి కల్పనకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ఎల్లప్పుడూ మైనా ర్టీ వర్గాలకు మంచి చేయాలని ఆలోచించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు అని మంత్రి ఎన్. ఎండీ. ఫరూక్ పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యా రంగంలో దేశానికి అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలు, చేసిన సేవలు మరచిపోలేమన్నారు. అలాంటి మహనీయుని సేవలు అద్వితీయమని వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి ఆయన చూపిన బాటలో పయనించడమేనన్నారు.

శాసన మండలి మాజీ చైర్మన్, మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మైనార్టీలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశార న్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకునేందుక అవకాశాలు కల్పించారన్నారు. ముస్లింలకు చేయూతనిచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, మానవ సేవే మాధవ సేవ అని భావించే వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు.

గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల కోసం రాబోయే 5 సంవత్సరాలు ప్రభుత్వం ఇచ్చే పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు రాజబాట ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తిరువూరు శాసనసభ్యులు కే. శ్రీనివాసరావు, మదనపల్లి శాసనసభ్యులు షాజుద్దీన్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అవిరళ కృషి చేసిన వ్యక్తి ఆజాద్ అని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తొలుత ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, నాయకులు, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్షవర్ధన్, కమిషనర్ సిహెచ్. శ్రీధర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ మస్తాన్, మైనార్టీ వర్గాల మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

## పద్ధతి మార్చుకోండి..

(మొదటిపేజీ తరువాయి)



నిర్వహించారు. గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటాన్ని ఈ సందర్భంగా వారు గుర్తించారు. ప్రతిరోజు తరగతుల వారీగా విద్యార్థినులతో వంట పనులు చేయించడం తో పాటు మరుగుదొడ్ల పరిశుభ్రత పనులను చేయిస్తున్నారని ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులకు వివరించారు. పాఠశాలలో వారు పడుతున్న ఇబ్బందులను అధికారులకు ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు కూడా పాఠశాలకు విచ్చేసి అనారోగ్యం పాలైనా తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారంటూ పలువురు తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికా రులు పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు అంది స్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాలలో 60 బాత్రూం లు ఉన్నప్ప టికీ వాటిలో కేవలం 20 మాత్రమే అవి కూడా నామమాత్రంగా పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.



అంతేగాక పాఠశాలలోని సీసీ కెమెరాలకు కవర్లు చుట్టి ఉండటాన్ని అధికారులు గుర్తించి ఆశ్చర్యపోయారు. పాఠశాలలో ఉన్న అధ్వాన పరిస్థితులను గుర్తించి అక్కడి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక తమకు ఫిర్యాదు చేసిన విద్యార్థులపై బెదిరింపులకు దిగితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా అక్కడి ఉద్యో గులు, ఇతర సిబ్బంది తీరు మార్చుకుని సక్రమంగా పనిచేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా గురు కుల విద్యాలయాల కోఆర్డినేటర్ ప్రేమలత మాట్లాడుతూ గురుకుల పాఠశాల లో నీటి కొరత, ఇతర విభాగాల్లో ఉన్న అద్వాన్న పరిస్థితులను గుర్తించామ న్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకుల నిర్లక్ష్యంపై విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. వసతి గృహ ఉద్యోగుల నిర్లక్ష్య ధోరణి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. విద్యార్థినుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ప్రేమలత స్పష్టం చేశారు. ఈ అధికార బృందంలో గుడివాడ రూరల్ మండలం తాసిల్దార్, ఎండిఓ, ఎంఈఓ తదితరులు ఉన్నారు.

# అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా

(మొదటిపేజీ తరువాయి)

సోమ వారం కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో దక్షిణ ఏసీపీ యు.బంగారు రాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. నగరంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని, ఆయన పర్యవేక్షణలో కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ వారి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతనాల సంఘటనా స్థలాలను పరిశీలించి అక్కడ ఆధునిక సాంకేతిక ఆధారాలను సేకరించి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు కృష్ణ లంక క్రైమ్ ఎస్.ఐ వారి సిబ్బందితో కలిసి ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం స్థానిక నల్ల గేటు సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో పోలీస్ తనిఖీలను గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోనికి తీసుకున్నారు. విచారణలో అతని వద్ద నుండి సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నంద్యాల రామకృష్ణ రాజు (50) ఇతను కాంట్రాక్ట్ సి.సి.రోడ్ల పనులు చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో చెడు వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి తన వద్ద ఉన్న మూడు సొంత బైకులను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసాడు. తన చెడు వ్యసనాలకు, జల్సాలకు డబ్బులు సరిపోక ఏదైనా చేసి డబ్బులు సంపాదించాలని ఆలోచించి గతంలో తాను బైకులు తాకట్టు పెట్టిన విషయం గుర్తుకు వచ్చి, బైకులను దొంగతనం చేసి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దాం అని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తన ఉరిలో దొంగతనం చేసి దొరికితే అందరికి తెలిసిపోతుందనుకుని దూరంగా వెళ్లి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ సంవత్సరం మార్చ్ నెలలో బీమవరం నుండి విజయవాడ వచ్చి బస్టాండ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న బైకును గమనించి నకిలీ తాళాలతో తీయడానికి ప్రయత్నించగా రావడంతో ఆ బైక్ ను తీసుకుని వెళ్ళిపోయాడు. ఈ విధంగా విజయవాడ నగరంలో కృష్ణలంక, సూర్యారావు పేట, సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ల పరిదిలో బైక్ దొంగతనాలు చేసాడు. ఒక్కసారిగా అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని, అప్పుడు ఇంకా బాగా జల్సాలు చేయవచ్చు అనే ఆలోచనతో దొంగాతానాలు చేసి వాటిని దాచిపెట్టాడు. కేవలం ఎనిమిది నెలల కాలంలో మొత్తం 20 మోటార్ బైక్



లను దొంగతనం చేసి వాటిని ఎక్కడికైనా తీసుకువెళితే దొరికిపోతా అనే ఉద్దేశంతో వారధి డౌన్ పక్కనే ఉన్న ఒక పాడుబడిన భవనంలో ఉంచాడు.

ఈ నేపథ్యంలో కృష్ణ లంక క్రైమ్ పోలీస్ వారికి రాబడిన పక్క సమాచారం మేరకు నల్ల గేటు సమీపంలో తనిఖీ లను చేసి నిందితుడిని పట్టుకోవడం జరిగింది. ఇతని సమాచారంతో గతంలో దొంగతం చేసిన 19 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని పట్టుకుని సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణలంక ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ జి.సాంబయ్య, జి ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ కె.బాబురావు లను పోలీస్ కమీషనర్, పోలీస్ అధికారులు అబినందించారు.

# వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును స్వయంగా పరిశీలించాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును శాఖాధిపతులు స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్లి పరిశీలించాలని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన సమస్యలకు శాఖధిపతులు స్వయంగా తామే ఫీల్డ్ లో పరిశీలించి సమస్యను సత్వరంగా పరిష్కరించాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పారిశుద్ధ్య నిర్వహణ, ఆక్రమణలు, సుందరీ కరణ, నేటి కులాయి, సిసి రోడ్, భూగర్భ డ్రైనేజీ, డ్రైన్ కల్వర్టలు, ఇంటి పట్టా, ఆస్తి పనులు లో డోర్ నెంబర్ సరి చేయుట, డ్రైనేజ్ తదితర సమస్యలపై ఫిర్యాదులను అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగంలో నాలుగు ఫిర్యాదులు అందగా, ప్రజా ఆరోగ్యంలో మూడు రెవెన్యూలో రెండు, మొత్తంగా సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యనారాయణ కుమారి, జాయింట్ డైరెక్టర్, ఇన్చార్జి పి. ఓ. (యు సి డి)డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డీఎఫ్ఓ మల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమస్యలను స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో "మీ కోసం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుంది. సోమవారం ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో 38 మంది ప్రజలు హాజరయ్యారు. ప్రతి ఒక్కరి సమస్యను స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారం చూపిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ, ఎస్పీ ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేసి, వాటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అలసత్వం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ లో పని చేస్తున్న మన అందరి బాధ్యత అని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల విషయంలో బాధ్యతతో వ్యవహరించి, వారి విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా సంప్రదించి, వారి సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, సమస్యల తీవ్రతను అంచనా వేసి తక్షణ పరిష్కారం చూపేలా ముందడుగు వేస్తున్నారు. జిల్లా ఎస్పీ, "మీ కోసం" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు విన్నా, వారి భద్రత, సంక్షేమం పోలీస్ శాఖకు ఎంతో ముఖ్యం అని చెప్పడమే కాకుండా, ప్రజలందరికీ కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని భరోసా కల్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో పామర్రు అసిస్సి విద్యార్థుల ప్రతిభ



**పామర్రు నవంబర్ 11 మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి స్కిప్పింగ్ రోప్ పోటీలలో పామర్రులోని అసిస్సీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వలసా సభాస్టియన్ తెలిపారు. రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ రోప్ అండర్– 14 బాలుర విభాగంలో జి.ఆదర్శ ఫ్రీ స్టైల్ విభాగంలో రెండో స్థానం, బాలికల విభాగంలో జి. మహిత మూడో స్థానం, అలాగే గ్రూప్ ఈవెంట్లో రెండో స్థానాన్ని తమ పాఠశాల విద్యార్థులు పొందినట్లు ఆమె చెప్పారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రోజ్ థామస్, వ్యాయామ అధ్యాపకుడు ఎం గ్లాడిసన్ అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 66 ఫిర్యాదులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి.లు ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, కృష్ణ మూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 66 ఫిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరిత గతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమంవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 09, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 06, భూవివాదాలకు సంబంధించినవి 07,, వివిధ మోసాలకు సంబంధించినవి 15, వేధింపులకు సంబంధించినవి 07, దొంగతనాలకు సంబంధించినవి 05, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 17, మొత్తం 66 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు బందలాయి చెరువుకు చెందిన గొరుముచ్చు దివాకర్ (54) లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగింది. సేకరించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఘంటసాల మండలం పాప వినాయకుల నుండి శ్రీకాకుళం వైపు వెళుతున్న లారీ పంటకాలలోకి దూసుకు వెళ్లడంతో డ్రైవర్ దివాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై ఘంటసాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దివాకర్‌కు భార్య ఇరువురు కుమారులు కాగా ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు చూసే వారిని సైతం కంటనీరు పెట్టించాయి. దివాకర్ మృతితో బందలాయి చెరువులో విషాదఛాయలు నెలకొన్నాయి.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం 6వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 30 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశ పెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 30 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## కారుణ్య నియామకం కింద ఇద్దరికీ ఉద్యోగాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ విధి నిర్వహణలో అనారోగ్యం కారణాలతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద కే.రమ్యకు జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా సిహెచ్.నవ్యకు గన్నవరం మండలంలో గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పోస్టింగ్ ఇస్తూ సోమవారం కలెక్టరేట్ లో తన చాంబర్‌లో నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి అరుణ పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలి



**నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్:** నందిగామ రైతు బజార్ ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నందిగామ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ కార్య దర్శి కె.గోపాల్ మాట్లాడుతూ. నందిగామ రైతు బజార్లో గత 15 సంవత్సరాల నుండి హమాలీ / ముఠా కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. తమకు గత 5 సంవత్సరాల క్రితం నిర్ణయించిన కూలి రేట్లే ఇప్పటికీ అమలవుతున్నాయని, ఈ కాలంలో అన్ని నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, విద్య, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పెరిగిన ధరలు – ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లతో పోల్చితే జీవనం గడపటం కష్టతరంగా మారిందన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ అప్పులపాలవుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కూలి రేట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కూరగాయల బస్తా 1కి 15/-. రూపాయలు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం జనవరిలో ఐదు రూపాయలు చొప్పున కూలి రేటు పెంచాలని డిమాండ్ చేశారు. నందిగామ రైతు బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నందిగామ కమిటి సభ్యులు ముఠా వర్కర్స్ షేక్ రఫీ, గుడిసె దేవరాజు, దామాల ముక్కంటి, యాదవుల మరియన్న, సాయి గోపి పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**పామ్రరు నంబర్ 11 మేజర్ న్యూస్ :** కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుఝామునుండే మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు విచ్చేసి దీపారాధనలు చేసి, పూజలు నిర్వహించారు. అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని శ్రీ రేణుకా పరమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వరద అప్పారావు పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అలాగే బుచ్చమ్మ ఆశ్రమంలోని శ్రీ పర్వత వర్ధినీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంతో పాటు మండలంలోని దేవాలయాల్లో ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## నిజాంపేట్ మల్లన్నను దర్శించిన పలువురు ప్రముఖులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ రోజు కార్తీక మాసంలో రెండవ సోమవారం కావడంతో సోమవారం ఉదయం 3 గం. నుండి మధ్యాహ్నం 12 గం. వరకు హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి పలువురు ప్రముఖులు, భక్తులు అభిషేకములలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనే



యులు, జానకీ లక్ష్మి దంపతులతో పాటు పాల్వంచ రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి, జీడిమెట్ల సావిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ అధినేత పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, వేములపల్లి వెంకట సీతారామయ్య, కసిరెడ్డి వంశీ, ఎన్.టీ.వి. రిపోర్టర్ మాధవి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, తులసీ గోవర్ధని, ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ రేవు ముత్యాల రాజు సోదరి దంపతులు కొండా కిరణ్ కుమార్, నందిత, స్వామి వారి సేవకులు శంకర మల్లిఖార్జున శర్మ, ఎం. లక్ష్మీ నరసింహ మూర్తి, ఉక్కలం అనంత కృష్ణ, రాయపాటి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు చల్లపల్లి విద్యార్థిని రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టులోకి ఎంపిక



**చల్లపల్లి, నవంబరు 11 మేజర్ న్యూస్ :** వాలీబాల్ జాతీయస్థాయి పోటీలకు చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంకు చెందిన కుంచె దివ్య ఎంపికైంది. త్వరలో జరుగనున్న అండర్ 14 జాతీయ వాలీబాల్ పోటీలకు రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టులోకి దివ్యను ఎంపికచేశారు. చల్లపల్లి రాజా హైస్కూల్లో దివ్య తొమ్మిదవ తరగతి చదువుతోంది. విజయనగరంలో నిర్వహిస్తున్న సెలక్షన్స్ ద్వారా ప్రాబబుల్స్ జట్టులో స్థానం దక్కించుకుంది.

# ఘనంగా పాండురంగడి ఉత్సవాలు

### రేపే రథోత్సవం..! స్వామివారి భారీ ఊరేగింపు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చిలకలపూడి లో వేంచేసి ఉన్న శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలు కార్తీక మాసం సందర్భంగా ప్రారంభమయ్యాయి. 6 రోజులు పాటు జరిగా ఈ ఉత్సవాలు కార్తీక పౌర్ణమితో ముగుస్తాయి. రేపు అనగా బుధవారం నగర వీధుల్లో స్వామివారికి రథోత్సవ కార్యక్రమం,( ఏనుగు అంబారి) ఊరేగింపు మహోత్సవం నిర్వహిస్తారు. పండరీపురం తర్వాత కృష్ణాజిల్లా చిలకలపూడి లో వేంచేసి ఉన్న పాండురంగడిని, భక్తులు విశేషంగా పూజిస్తారు. స్వామివారిని దర్శించడానికి, ఉభయ రాష్ట్రాల నుండి ప్రజలు విచ్చేసి స్వామివారిని కొలుస్తారు. ఇష్టంగా మొక్కిన వారి కష్టాలు తొలగించే పాండురంగ స్వామి ఉత్సవాలు ప్రతి యేటా కార్తీకమాసంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రథోత్సవం, ఏనుగు అంబారి ఊరేగింపు కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,నగర ప్రముఖులు పాల్గొంటారు. విట్టల విట్టల నామస్మరణతో మారుమోగుతున్న ఆలయం : పాండురంగ స్వామి దేవాలయం కార్తీకమాస శోభను సంతరించుకుంది. ప్రాంగణంలో ఉన్న శివాలయానికి భక్తులు తండలుగా శివయ్యను దర్శించుకోవడం జరుగుతొంది. దేవాలయ ప్రాంగణమంతా విట్టల విఠల నామస్మరణతో మార్మొగుతోంది. ఆది వారం నుండి ప్రారంభమైన ఉత్సవాలు శుక్రవారంతో ముగుస్తాయి. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలంకరణలతో అలరారుతోంది. కార్తీక పౌర్ణమి రోజు మంగినపూడి లో సముద్ర స్నానాలు ఆచరించి, అశేష సంఖ్యలో భక్తులు రంగడిని దర్శిస్తారు. ఆలయ నిర్వహకులు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు



**నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటికిట్లాడాయి, కార్తీక మాసం రెండో సోమవారం కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం, గొల్లమూడి శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, దాములూరు పల్లగిరి, నందిగామ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయాలు భక్తుల పోటెత్తారు. తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాల వద్ద బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు ఆదిదేవులకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు బిల్వ పుష్ప అర్చన పూజలు జరిగాయి, ఆలయాల ప్రాంగణంలో భక్తులు కార్తీక జ్యోతిలు వెలిగించి దీపలక్ష్మికి పూజలు చేశారు.

## కార్తీక సోమవారం శోభ





**మొవ్వ (నవంబర్ 11) మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ మొవ్వలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి భీమేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం కావడంతో భక్తులతో కిటకిటలాడుతూ కార్తీక మాసం శోభ సంతరించుకుంది. తెల్లవారుజామునే భీమేశ్వర స్వామివారిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మొవ్వ. బుచ్చి రామ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# జన సందోహంతో శివాలయాలు







**కంచికచర్ల నవంబర్ 11 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మండలంలోని గ్రామాల్లో కార్తీకమాస రెండవ సోమవారం తెల్లవారుజాము నుండి దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు. బ్రహ్మ ముహూర్తం నుండే భక్తులు శివాలయాలలో దీపారాధన చేసి, తులసి పూజ గావించి, స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయాలు తెల్లవారుజాము నుండి భక్త జన సందోహంతో కిటకిటలాడాయి. మహిళలు కార్తీక దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించారు. స్థానిక శివాలయంలో భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. శ్రీ శివ సాయి క్షేత్రంలో భక్తులు స్వామివారి ప్రత్యేక అభిషేకములు చేయించుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయాలు మారుమృగాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కార్తీక మాసం లో నిత్యం పరమశివునికి విశేష పూజలు, ఏకాదశి రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, బిల్వార్చనలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మౌలానా ఆజాద్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి





మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారతరత్న జనాబ్ మౌలాన అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ జాతీయత, సమగ్రతలను పెంపొందించే విధంగా ఆజాద్ గొప్ప ఆలోచనలు, దూరదృష్టి గల మహోన్నత వ్యక్తి అని, ఆయన దేశానికి చేసిన సేవలు ముఖ్యంగా విద్యారంగానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఐఐటి వంటి జాతీయ ఉన్నత విద్యా సంస్థలు దేశంలో ఏర్పాటుకు ఆనాటి మౌలానా గొప్ప ఆలోచనలే కారణం అన్నారు. ఆయన తన ఇంటిలోనే చదివి 5 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన మహనీయుడని, ఆజాద్ వంటి గొప్ప వ్యక్తుల గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన ఆలోచనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కవి, బహుభాషా కోవిదుడు, జాతిపిత గాంధీ మహాత్మునికి సన్నిహితుడు, ఆయనతోపాటు అనేకసార్లు జైలుకెళ్లిన స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినంగా నేడు మనం జరుపుకుంటున్నా మని అన్నారు. విద్య శాఖ మంత్రిగా అనేక విద్యాసంస్కరణలు తెచ్చారని అన్నారు. అక్షరాస్యత పెంపునకు, 14 ఏళ్ల వరకు నిర్బంధ విద్య, వయోజన విద్యకు ఆద్యుడు అబుల్ కలాం అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ మనదేశంలో వివిధ మతాలు, ప్రాంతాలు, భాషలు, జాతులను ఏకతాటిపై నిలపడానికి ఆజాద్ ఆనాడే బీజం వేశారని, దేశం విడిపోకుండా కాపాడారని, భిన్నత్వంలో ఏకత్వం కలిగి దేశ జాతీయ సమైక్యత సమగ్రతలను చాటి చెప్పి న మహనీయుడని కొనియాడారు. పలువురు మైనార్టీ నాయకులు, ముస్లిం పె ద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆజాద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డీఈవో పివిజె రామారావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డి.ఎస్.పి ఎండి అబ్దుల్ సుభాని, డివైఈవో శేఖర్ సింగ్, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ మహమ్మద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, మైనార్టీ సంక్షేమ శాఖ సూపరింటెంట్ కోటేశ్వరమ్మ, ఉర్దూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదంలో గృహం దగ్ధం కావటంతో సహాయం



చల్లపల్లి, నవంబరు 11, మేజర్ న్యూస్ : (అగ్నిప్రమాదంలో నష్టపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందించటం అభినందనీయమని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు అన్నారు. ఘంటసాల దళితవాడకు చెందిన ఉప్పులేటి సుదర్శన్ గృహం ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. వారి రెండవ కుమారుడు కార్తీక్ చల్లపల్లిలోని విజయక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం కలిసి సమీకరించిన రూ.79 వేల నగదును సోమవారం చల్లపల్లి సీఐ చేతులమీదుగా ప్రిన్సిపాల్ దుట్టా శివరామ్ ప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కరస్పాండెంట్ దుట్టా శివ రామప్రసాద్ కళాశాల ఫీజు, పరీక్ష ఫీజును రూ.17,600 మాఫీ చేయటంతోపాటు మరో రూ.3400 నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముకులు అడపా రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నగదుతోపాటు బియ్యం, సరుకులు, దుస్తులు సైతం అందచేసి అండగా నిలిచారు.

# రైతులకు ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలి



చల్లపల్లి నవంబరు 11 మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీలతకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతునేతలు మాట్లాడుతూ, ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2.45 లక్షల రుణభారం పడిందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసి, రబీ సీజన్ ప్రారంభమవుతున్న దశలో రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్నారనీ, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనీ, పెట్టుబడి సాయం రూ.20వేలను అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, రైతు నాయకులు వేమూరి రత్నగిరిరావు, మల్లుపెద్ది బోసు, చంద్ర సుబ్బారావు, దాసరి గోపాలకృష్ణ, సీపీఐ నాయకులు పెనుమత్స ప్రభాకరరావు, నక్కా శ్రీను, లంకె నాగమల్లి, శేషు తదితరులు పాల్గొన్నారు.



## మౌలానా ఆజాద్ జయంతి

చల్లపల్లి, నవంబరు 11, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య పోరాటంలో భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్ రిజ్వాన్ అన్నారు. సోమవారం చల్లపల్లిలో ఆజాద్ జయంతిని రిజ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు, ముస్లింలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెద్దలు ఎండి. అన్వర్భాషా, కాంగ్రెస్ నేతలు కొండేటి భాస్కరరావు, జగ్గవరపు బాబూరావు, పాల్మనాజు, గోళ్ల వెంకట సుబ్బారావు, ముస్లింలు సయ్యద్ జహీర్, హుస్సేన్, రవూఫ్, హుస్సేన్ ఖాన్, జావీద్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## పాపారావుకి శుభాకాంక్షలు తెలిపిన బొబ్బా గోవర్ధన్.



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన రాష్ట్ర సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు చిలకలపూడి పాపారావుకు ఎన్నారై బొబ్బా గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విజయవాడలో పాపారావును కలసిన బొబ్బా గోవర్ధన్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అవనిగడ్డ నియోజకవర్గంలోని అగ్ని కుల క్షత్రియుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మత్స్యకార గ్రామాలలో సదుపాయాలు మెరుగు పరిచేందుకు సహకరించాలని కోరారు.

## రోప్ స్కిప్పింగ్ పోటీలలో 6 పతకాలు సాధించిన పామర్రు హై స్కూల్ విద్యార్థులు



పామర్రు నవంబర్ 11 మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పామర్రులోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరు పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఇందిరా రాణి తెలిపారు. ఈనెల 8,9 తేదీలలో భీమవరం ఎస్ సిహెచ్.బిఆర్బి ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర పోటీలలో తమ విద్యార్థులు ఈ పతకాలను సాధించారన్నారు. స్కూల్ గేమ్స్ రోప్ స్కిప్పింగ్ పోటీలలో వెంకట వర్షిత్ బంగారు పతకాన్ని, సాయి షణ్ముఖి రెండు కాంస్య పతకాలను, షేక్ హుమేర కాంస్య పతకాన్ని, జె.శ్రీరామ్ రజిత పతకాన్ని, భాను చందు రజిత పతకాన్ని సాధించినట్లు చెప్పారు. బంగారు, కాంస్య పతకాలను సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు పతకాలను సాధించేందుకు శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ అధ్యాపకులు జి.మురళి, రవికిషోర్లను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలితోపాటు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన నాగేశ్వర రెడ్డి



రెడ్డిగూడెం, నవంబర్ 11, మేజర్ న్యూస్ : మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సిఫార్సు లేఖ ద్వారా రంగాపురం గ్రామానికి చెందిన కన్యాల సుబ్బారావు కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1,10,104 చెక్కును ముప్పిడి నాగేశ్వరరెడ్డి సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానలపాటి వేణుగోపాల రెడ్డి, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, కాంత రెడ్డి, సుభాని, సువర్ణ రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి భారీ సర్కారు కేటాయింపులు

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పందించారు. సోమవారం కాకానీ నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మ ఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సంతోషకర విషయమన్నారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్ల అదనపు నిధులు కేటాయించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం మేళవింపునకు ప్రతిబింబంగా ఉన్న బడ్జెట్ ఇది అని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. సంపద సృష్టించాలన్న సీఎం ఆలోచనలను ఆచరణలో పెట్టే బడ్జెట్ ఇది అని చెప్పుకొచ్చారు.సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మ ఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సంతోషకర విషయమన్నారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్ల అదనపు నిధులు కేటాయించడం రైతుల్లో ఆనందాన్ని నింపుతుందన్నారు. రైతులకు ఆదాయాన్ని పెంచే పథకాలకు కూడా ఆరు నుంచి పది రెట్లు నిధులు పెంచారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకి వి.ఎలీషా దేవ సహాయం ఎంపిక



**గన్నవరం, నవంబర్ 11, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో సీనియర్ మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులైన వి.ఎలీషా దేవ సహాయంని రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. జాతీయ విద్యా దినోత్సవం 2024 ను పురస్కరించుకొని, ఈ అవార్డుని ప్రధానం చేస్తారు. గన్నవరం ప్రాంతానికి చెందిన ఈయన తన హై స్కూల్ విద్య జడ్పీ హైస్కూల్ గన్నవరం, విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ డిప్లొమా, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. తదుపరి 2001లో ఏపీపీఎస్సీ ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ గా ఎంపిక కాబడి, గురుకుల పాలిటెక్నిక్ రాజమండ్రిలో తన అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పుతూ, ఎక్కువ మంది విద్యార్థుల ప్రాంగణ ఎంపికలకు ఎంతో కృషి చేశారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్, చండీగర్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ ని పూర్తి చేశారు, అలాగే యూనివర్సిటీ తృతీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర అధ్యాపకుల సంఘము నాయకులుగా కొన్ని సంవత్సరాలనుండి సేవలందిస్తున్నారు. గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటులో ఈయన ఎంతో కృషి చేశారు. రాష్ట్ర అవార్డుకి ఎన్నికైన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు

**సుమారు ఎనిమిది లక్షల రూపాయలు జరిమానా**




**గన్నవరం, నవంబర్ 11, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలంలో విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఇండస్ట్రియల్ సర్వీసుల పై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 41 బృందాలుగా ఏర్పడి 2192 గృహ సర్వీసులు, 123 వాణిజ్య సముదాయాలు, 13 ఇండస్ట్రియల్ సర్వీసులను తనిఖీ చేసినారు. వాటిలో 167 సర్వీసులకు అదనపులోడు 364 కే డబ్ల్యు మొత్తానికి రూ..7,50,000ల, విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇద్దరు వినియోగదారులను గుర్తించి వారికి రూ.50,000ల జరిమానా విధించారు.. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు. 9440812362. 9440812363, 8331014951. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో గుణదల ఈఈ పి. హరిబాబు, గుణదల డిఈఈ ఈ. రామ్మూర్తి, గన్నవరం ఏఈ ఎం. వెంకటరాజు గుణదల డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన విగ్రహావిష్కరణలో పాల్గొనడం సంతోషకరం





**నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్ :** వీరులపాడు మండలం లోని కొణతాలపల్లి గ్రామంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజీవన్ రామ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ దళితుల్లో జరుగుతున్న అసమానతలను గుర్తించి ఎక్కడో ఈదుముడి అనే గ్రామంలో 23 మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈరోజు భారతదేశంలోని ఒక సంచలనంగా మారిందని ఎమ్మార్పీఎస్ అనే ఉద్యమం భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా ఒప్పించి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలి అనే తీర్పును తీసుకురావడంలో మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని సర్వం త్యాగం చేశారని ఆయనతో కలిసి మహనీయుల నూతన విగ్రహావిష్కరణలో పాల్గొనడం నిజంగా చాలా సంతోషదాయకమని అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి బాబు జగ్జీవన్ రామ్, దళిత హక్కుల పరిరక్షకుడు బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం. సామాజిక న్యాయం పై జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దళిత జాతిని జాగృతం. దళిత ప్రజల భవిష్యత్ కు భరోసా, వారికి సరైన గౌరవం ఇవ్వడమే బాబు జగ్జీవన్ రామ్‌కి మనమందించే అసలైన నివాళి అని తంగిరాల సౌమ్య తెలియజేశారు. సమాజంలో కుల వివక్ష, లింగ వివక్షలను రూపుమాపడానికి తన జీవితాంతం కృషిచేసిన మహనీయుడు జ్యోతీరావు పూలే. స్త్రీ విద్య సమాజానికి వెలుగునిస్తుందని గుర్తించి ఆ దిశగా బాలికా పాఠశాలలను నెలకొల్పిన దార్శనికుడు, బడుగుజనోద్ధారకుడు జ్యోతీరావు పూలే. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అండగా నిలిచి పూలే ఆశయసాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు



**గంపలగూడెం, మేజర్ న్యూస్:** భారతదేశ తొలి విద్యా మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పీవీడీఎల్ నరసింహారావు అన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని స్థానిక గీతాంజలి హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం భారత దేశంలో గ్రామీణ పేదలకు, బాలికలకు విద్యను అందించడంపై అబ్దుల్ కలాం దృష్టి సారించారని, వయోజన అక్షరాస్యతను ప్రోత్సహించడం, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం, సార్వత్రిక ప్రాథమిక విద్యను విస్తరించడంతోపాటు వృత్తిపరమైన శిక్షణకు కూడా అబ్దుల్ కలామ్ ఆజాద్ అధిక ప్రాధాన్యతనిచ్చారని నరసింహారావు తెలిపారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దూరదృష్టి కారణంగానే దేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పడ్డాయని, ఫలితంగా దేశంలో ఉన్నత విద్యకు అత్యున్నతం మార్గం ఏర్పడిందని ఎంఈఓ పేర్కొన్నారు. అబ్దుల్ కలాం మంచి రచయితని ఆయన కలం పేరే ఆజాద్ అని వివరించారు. పాఠశాల డైరెక్టర్ యరమల వెంకట రెడ్డి తదితరులు నరసింహారావును ఘనంగా సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఎం గోపాలకృష్ణ, అచ్చారావులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం వినియోగించుకోవాలి



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అనే పథకాన్ని బాపులపాడు మండలంలో ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశంతో వేలేరు గ్రామంలో చేపట్టారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు నుంచి మచిలీపట్నం ఎస్ఇ, విజిలెన్స్ డిఇ, గుడివాడ డిఇ, డిఇ టెక్నికల్, హనుమాన్ జంక్షన్ ఏడిఇ, ఏఇ, గ్రామస్తులు, రైతులు, సోలార్ కంపనీ వెండర్స్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగినటువంటి సమావేశంలో రాష్ట్ర రైతు సమైఖ్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది చాలా ప్రాముఖ్యమైనటువంటి పథకం, ప్రత్యేకించి ప్రతి పౌరులు గ్రామంలో నివాస గృహాలు ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా దీన్ని వినియోగించుకోవాలి. వినియోగదారులకు విద్యుత్తు బిల్లుల ఒత్తిడి తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తూ ప్రతి వినియోగదారుడికి సామర్థ్యాన్ని బట్టి రూ. 78,000 వరకు సబ్సిడీ ఇచ్చే విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది. మీ యొక్క అవసరాన్ని బట్టి 1 కిలో వాట్, 2 కిలో వాట్లు, 3 కిలో వాట్లు అనేది టెక్నికల్ పర్సన్ తెలియచేస్తారు. ఆ విధంగా ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కోటి ఇళ్లపై రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్నో కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నటువంటి మన వేలేరు గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీసుకోవాలని ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులు రావటం జరిగింది. మనకి విద్యుత్ అనేది నిత్యవసర వస్తువు, సెల్ఫోన్ ఏ విధంగా నిత్యవసర వస్తువో, అట్లాగే ప్రతి వ్యక్తి విద్యుత్ మీద ఆధారపడే జీవన సాగిస్తున్నాడు. దీంట్లో ఉత్పత్తి కన్నా కూడా అవసరం ఎక్కువ అవ్వటం వలన దేశంలో విద్యుత్ వాడకాన్ని తగ్గిస్తూ దాని స్థానంలో సోలార్ ని తీసుకొచ్చినట్టు అయితే ప్రజలకి, ప్రభుత్వానికి కూడా మేలు జరుగుతుందని ఈ పథకాన్ని ఆచరించడానికి ముందుకు తీసుకొచ్చారు. దీన్ని సాధ్యమైనంత వరకు ప్రతి వ్యక్తి గనుక ఉపయోగించుకున్నట్లైతే ఈ గ్రామం మోడల్ విలేజ్ గా ఈ జిల్లాలో, రాష్ట్రంలో కూడా ఆదర్శ గ్రామంగా ఏర్పాటు అవుతుంది. దానివల్ల ఈ గ్రామానికి మరింతగా అభివృద్ధి చెందడానికి మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా ఈ సోలార్ ప్యానల్ ప్రతి ఇంటి మీద మనం ఏర్పాటు చేసుకొని విద్యుత్ వాడటాన్ని కొంతవరకు తగ్గించుకుని, బిల్లును కూడా కొంతవరకు తగ్గించిన అవకాశం ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ పథకంలో భాగస్వాములు అవ్వాలని తెలియచేసారు. ఎలక్ట్రికల్ ఎస్ఈ- మచిలీపట్నం వారు మాట్లాడుతూ వివిధ కిలో వాట్ల కెపాసిటీలతో కూడిన సోలార్ ప్యానెల్లను ఇంటి పైన బిగించుకోవటం వలన కరంట్ బిల్లును తగ్గించుకోవటం కాకుండా, గవర్నమెంట్ కు మనమే కరెంటును తిరిగి ఇచ్చే స్థాయికి చేరుతాం అని తెలియచేసారు. డిఇ టెక్నికల్ సుధాకర్ మాట్లాడుతూ పూర్వపు రోజుల్లో ఉన్న వనరులు ఇప్పుడు ఎలా అయితే మనకు దొరకట్లేదో, అలాగే ఇప్పుడు ఉన్న వనరులు మన భావి తరాలకు దొరకటం కష్టం కనుక, ప్రజలందరూ సోలార్ రూఫ్ టాప్ సిస్టంలను ఏర్పాటు చేసుకోవలసినదిగా తెలియచేసారు. ఏడిఇ శ్రీనివాస్ హనుమాన్ జంక్షన్ వారు మాట్లాడుతూ సోలార్ ప్యానెల్స్ పెట్టుకోవటం వల్ల వచ్చే ఉపయోగాలను, ముఖ్యంగా వ్యవసాయానికి, రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ అవిర్నేని భవాని శంకర్, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామస్వామి, మిల్క్ సొసైటీ అధ్యక్షులు దోనవల్లి రామారావు, శ్రీకాకుళపు రాజేష్, దోనవల్లి సత్యనారాయణ, గోళ్ళ శివనాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మలతో మాట్లాడి అడ్డగోలు నిర్ణయాలు





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్ని వ్యవస్థల్ని నాశనం చేసినట్టే గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసింది, రాత్రి ఆత్మలతో మాట్లాడటం, ఉదయాన్నే అడ్డగోలు నిర్ణయాలు అమలు చేశారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం విజయవాడ ఎ1 ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జిఓ.117 తీసుకొచ్చి స్కూల్స్ మూసేసారు, ఒక్క టీచర్ పోస్టు భర్తీ చెయ్యలేదు. వెయ్యి స్కూల్స్ లో సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మేము వచ్చిన తరువాత టెస్ట్ పెడితే 90 శాతం విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. వాళ్ళ భవిష్యత్తు తో గత ప్రభుత్వం ఆటలాడింది. టోఫెల్, ఐబీ కూడా అలాంటి నిర్ణయాలే కనీస అవగాహన లేకుండా ఎటువంటి ప్రిపరేషన్ లేకుండా నిర్ణయాలు అమలు చేసారు.

**విద్యావ్యవస్థలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేం**

విద్యా వ్యవస్థలో ఇతర శాఖల్లో తీసుకున్నట్టు నిర్ణయాలు తీసుకోలేం. మనం తీసుకునే నిర్ణయం కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది. అందుకే నేను ఏ నిర్ణయం తీసుకున్నా అందరితో చర్చించి అది మనం అమలు చేయగలమా లేదా? విద్యార్థులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారా లేదా తెలుసుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. గత ప్రభుత్వంలో పబ్లిసిటీ ఎక్కువ పని తక్కువ. ఫీజు రీఎంబర్స్‌మెంట్, వివిధ బిల్లులకు సంబంధించి రూ.6,500 కోట్లు బకాయిలు నా నెత్తిన పెట్టి పోయారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. గత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలపై సమీక్ష చేస్తున్నాం. వచ్చే విద్యా సం. నుండి వ్యవస్థను గాడిన పెడతాం.

**విద్యార్థుల తలరాతను మార్చేది గురువు!**

తలరాతను రాసేది బ్రహ్మ అయితే, విద్యార్థుల తల రాతను మార్చేది గురువు. విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా మార్చే ఉపాధ్యాయులందరికీ పాదాభివందనం. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన దేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. వరదలు కారణంగా మనం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోలేకపోయాం. ఉపాధ్యాయ వృత్తి అంటే మనకి మొదట గుర్తొచ్చేది డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు. రాధాకృష్ణన్ గారు మైసూర్ యూనివర్సిటీ నుండి కలకత్తా యూనివర్సిటీకి వెళ్తున్నప్పుడు విద్యార్థులంతా రోడ్ల మీదకి వచ్చి పూల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులకు మాత్రమే దక్కే అరుదైన గౌరవం అది. ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు నిలబెట్టే చెత్త ప్రభుత్వం పోయింది. ఉపాధ్యాయులను గౌరవించే ప్రజాప్రభుత్వం వచ్చింది.

**విద్యాశాఖ తీసుకోవద్దని సలహా ఇచ్చారు**

నేను విద్యా శాఖ తీసుకుంటున్నా అని తెలియగానే ఎంతో మంది అది కష్టమైన శాఖ, అనేక సమస్యలు ఉన్నాయి, మీరు తీసుకోవద్దని సలహా ఇచ్చారు. స్టాన్ఫోర్డ్ లో ఎంబీఏ చేసిన నేను కాకపోతే ఇంకెవరు తీసుకుంటారు అని ఛాలెంజ్ గా తీసుకున్నాను. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చెయ్యడమే నా ఎజెండా. కేజీ టూ పీజీ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నాను. డిల్లీ మోడల్, కేరళ మోడల్ కాదు ఐదేళ్ల లో అందరూ ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుకునే విధంగా చేస్తాను. విలువలతో కూడిన విద్య అవసరం. మార్కులు, ర్యాంకులు ఎంత ముఖ్యమో అంతకంటే ముఖ్యమైనది విలువలు. మహిళల్ని గౌరవించడం, ఇతరులకు సహాయం చేయడం, తల్లితండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం లాంటివి విద్యలో భాగం కావాలి. సమాజానికి ఉత్తమ పౌరులను అందించే విధంగా మన విద్యా వ్యవస్థ ఉండాలి. ఉత్తమ పౌరులను తయారుచేసే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనేది నా లక్ష్యం.నా బలం, బలగం అయిన ఉపాధ్యాయుల వలనే ఇది సాధ్యం అవుతుంది. అవుట్ కం బేస్డ్ విద్య కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి. రాష్ట్రంలో విద్యావ్యవస్థను రాబోయే రోజుల్లో నెం.1 చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. రాబోయే.రోజుల్లో ఉన్నతవిద్యలో ఎన్ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో రాష్ట్రానికి 3 వ స్థానం సాధిస్తాం. అదేవిధంగా ప్రపంచంలో టాప్ 100 వర్సిటీల్లో ఏపీ వర్శిటీ ఉండేలా కృషిచేస్తాం.

**విద్యావ్యవస్థ రాజకీయాలకు అతీతంగా ఉండాలి**

విద్యా వ్యవస్థ రాజకీయాలకు అతీతంగా ఉండాలని బలంగా నమ్మే వ్యక్తిని నేను. గత ప్రభుత్వం లో పేర్లు, రంగులు, ఫోటోల పిచ్చి మీరు అందరూ చూసారు. నేను మంత్రి అయిన తరువాత ఎక్కడా నా ఫోటో పెట్టొద్దని చెప్పాను. పార్టీ రంగులు, నాయకుల పేర్లు వద్దని ఆదేశాలు జారీ చేసాను. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ లాంటి గొప్ప వ్యక్తుల పేర్లతో పథకాలు అమలు చేస్తున్నాం. ఒక పాఠం చెప్పాలి అంటే ఎంత కష్టమో నాకు తెలుసు, అందరికీ అర్థం అయ్యేలా చెప్పడం ఇంకా కష్టం. ఉపాధ్యాయులు ప్రిపేర్ అవ్వడానికి టైం పడుతుంది. అందుకే ఉపాధ్యాయులకు చదువు చెప్పే బాధ్యత తప్ప ఇతర పనులు పెట్టకూడదు అని నేను బలంగా నమ్ముతాను. గత ప్రభుత్వం అనేక యాప్ లు తీసుకొచ్చి చదువు చెప్పాల్సిన మీతో బాత్ రూమ్ ఫోటోలు తీయించింది. నేను పనికిమాలిన యాప్స్ అన్ని తీసేయ్ మని ఆదేశించాను. మీ మీద భారం తగ్గించేందుకు అధికారులతో చర్చిస్తున్నాను. త్వరలోనే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కూడా నిర్వహించబోతున్నాం. ఏడాదికి 4 సార్లు మెగా పిటిఎం నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల నుండి అందరూ భాగస్వామ్యం కావాలి. విద్యార్థుల సామర్థ్యాన్ని తల్లితండ్రులకు తెలిసేలా చెయ్యడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది.

**త్వరలో మెగా డిఎస్సీ నిర్వహణ**

త్వరలోనే మెగా డిఎస్సి నిర్వహిస్తున్నాం. క్లాస్ కో టీచర్ ఖచ్చితంగా ఉండాలి అనేది నా లక్ష్యం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా పౌష్ఠిక ఆహారం అందిస్తున్నాం. జోన్ల వారీగా పిల్లలకు నచ్చే భోజనం అందించాలి అని నిర్ణయం తీసుకున్నాం. క్వాలిటీ విషయంలో రాజీ ఉండదు. ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తప్పవు. చదువుతో పాటు పిల్లలకు ఆటలు, సైన్స్ కాంపిటీషన్లు పెట్టబోతున్నాం. నాడు- నేడు అని పబ్లిసిటీ చేసారు అసలు కొన్ని స్కూల్స్ లో కూర్చోడానికి బల్లలే లేవు. అందుకే రాబోయే 3 ఏళ్లలో అన్ని స్కూల్స్ లో కనీస సదుపాయాలైన లీక్ ప్రూఫ్ భవనాలు, తాగునీరు, టాయ్ లెట్స్, కంప్యూటర్ ల్యాబ్స్ వంటివి కల్పించాలని ఆదేశాలు జారీ చేసాను. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న అందరికీ శుభాకాంక్షలు. నేను మీనుండి కోరుకునేది ఒక్కటే మీ సక్సెస్ స్టోరీస్ ఇతర ఉపాధ్యాయులకు షేర్ చేయండి. వచ్చే ఏడాదికి అవార్డులు అందుకునే వారి సంఖ్య డబుల్ అవ్వాలి. మీరు తలుచుకుంటే మనం ప్రైవేట్ స్కూల్స్ కి గట్టి పోటీ ఇవ్వగలరన్న నమ్మకం నాకుంది. అందరం కలిసి ప్రభుత్వ విద్యా వ్యవస్థ కు పూర్వ వైభవం తీసుకొద్దాం. విద్యార్థులను జాబ్ సీకర్స్ గా కాకుండా జాబ్ క్రియేటర్స్ గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఈ పోటీ ప్రపంచాన్ని ఛాలెంజ్ చేసే సూపర్ కిడ్స్ ను తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

# ప్రజల అర్జీలను సానుకూలంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల అర్జీలను సానుకూలంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ,డిఆర్ఓ కె చంద్రశేఖర రావు,కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీ కోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సమస్య వివరాలను అడిగి తెలుసుకుని సానుకూలంగా పరిష్కరించాలని వారికి సూచించారు. మొత్తం 126 అర్జీలు కలెక్టరేట్లో జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి: బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామ సర్పంచ్ రంగమణి, ఎంపిటిసి పుసునూరి లక్ష్మీనారాయణ 2014 సంవత్సరంలో రంగన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రంగన్న గూడెం, లింగన్నగూడెం గ్రామాల్లో సుమారు 31 మంది ఇల్లు పూర్తి చేసుకున్నారని, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద పరిశీలన చేసే తమకు రావలసిన పెండింగ్ లో ఉన్న బకాయిలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. నాగాయలంక మండలం చోడవరం గ్రామానికి చెందిన చిరివెళ్ల నాగరాజు 2021లో తమ గ్రామంలో క్షేత్ర సహాయకులుగా పనిచేసిన ఏ.ప్రశాంత్ పలు రకాల అవకతవకలకు పాల్పడడంతో అతనిని విధుల నుండి తొలగించారని, దీనిపై విచారణ జరిపి అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి ప్రభుత్వ సొమ్మును తిరిగి వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పెడన మండలం నందమూరు గ్రామ శివారు పెద నందమూరు గ్రామస్తులు పీవీవి శ్రీనివాస్,పరసా వెంకటేశ్వరరావు, నాగరాజు, మురళి కృష్ణ, కే వీర వెంకటేశ్వరరావు తమ గ్రామంలోకి వచ్చే రహదారిని ఆర్ఎస్ నెంబర్ 102–2లో ప్రభుత్వ పంచాయతీ రహదారి ఉందని ఆ రహదారిని పరసా సుబ్బారావు మరో ఎనిమిది మంది కలిసి రహదారి ఆక్రమించారని దీంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, రేషన్ లారీలు వెళ్లడానికి వీలు లేకుండా చేశారన్నారు.అలాగే మంచినీళ్ళ బావి దగ్గర గేదలు, గడ్డివాము వేయడంతో ఆ బావి నీళ్లు పూర్తిగా పాడై ప్రజలు తాగేందుకు నీరు దొరకక నానా అవస్థలు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడంలేదని పేర్కొంటూ ఫిర్యాదు అర్జీని అందజేశారు.బందరు మండలం మల్కాపటానికి చెందిన బుర్ర దుర్గా నాగాంజనేయులు మాట్లాడుతూ తన కుమారుడు భానుపూర్ణ అనీష్ నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో మొదటి తరగతి చదువుతున్నాడని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం కింద ఉచితంగా సీటు వచ్చిందని ప్రిన్సిపాల్ ఫోన్ కాల్ చేసి చెప్పడంతో తన బాలుడిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకుని చేర్పించానని, ఎటువంటి ఫీజు చెల్లించలేదని, గత మూడు రోజుల నుంచి ప్రిన్సిపాల్ ఫోన్ చేసి ఫీజు చెల్లించమని తన కుమారుడిని పాఠశాల బయట కూర్చోబెడుతున్నారని ఫిర్యాదు చేస్తూ పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాలంలో పరిష్కరించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకుముందు జిల్లా అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు జిల్లా అధికారులు ఆలస్యంగా రావడం సరైనది కాదని ఇకపై నిర్ణీత సమయంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. డి ఆర్ డి ఏ జీవనోపాదుల ఇంచార్జ్ అధికారి సకాలంలో సమావేశానికి రాకపోవడంపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వాట్సాప్ లో జిల్లా అధికారుల గ్రూపులో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి వార్షిక మాస్టర్ సర్కులర్ 2024–25 పోస్ట్ చేశామని అది క్షుణ్ణంగా పరిశీలించి ఏ ప్రభుత్వ శాఖకు ఏ మేరకు ఉపయోగపడుతుందో గమనించి మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు.జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం, సాధారణ వ్యవసాయంలో పండించే పంటలకు ఉన్న తేడాలను జిల్లావ్యాప్తంగా రైతులకు సవివరంగా తెలియజేయాలని వ్యవసాయ శాఖ డిపిఎం పార్థసారధికి సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం చేనేత దినోత్సవం గా పరిగణించి ప్రతి జిల్లా అధికారి చేనేత వస్త్రాలను ధరించి సమావేశానికి రావాలని ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వచ్చేవారం నుంచి చేనేత వస్త్రాల విక్రయ విభాగం ఏర్పాటు చేసి చేనేత రంగానికి ప్రోత్సాహం అందించినందుకు జిల్లాలోని వివిధ చేనేత సహకార సంఘాల కార్మికులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకట్రావు, పౌరసరఫరాల డీఎం సృజన,మత్యశాఖ జెడి చంద్రశేఖర్ డి టి డబ్ల్యూ పని ధూర్జటి పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్,రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, ఉద్యాన అధికారి జ్యోతి, ఏపీఎంఐపి పి.డీ. విజయలక్ష్మి, డిపిఓ అరుణ, సర్వే రికార్డుల ఏడి జోషిలా,మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డి ఎం హెచ్ ఓ గీతా బాయి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫినో బ్యాంక్ సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభం



విజయవాడ మేజర్ న్యూస్ : ఖాతాదారులతో పొదుపు (సేవింగ్) చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. నగరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ప్రక్రియను సులువుగా, సరళంగా, సౌకర్యవంతంగా మార్చామన్నారు. ఇప్పుడు ఖాతాదారులు తమ సేవింగ్స్ ను ఆదా చేయడంపై దృష్టి పెట్టామన్నారు. ఖాతాదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో భాగంగా అనేక ప్రయోజనాలు అందించేందుకు ఈ అకౌంట్ ప్రారంభించామని తెలిపారు. ఫినో బ్యాంక్ 25000 మర్చంట్ పాయింట్లలో దేనిలోనైనా గుల్లక్ ఖాతా తెరవవచ్చన్నారు. రూ. వెయ్యి కనిష్ట ఖాతా బ్యాలెన్తో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి ఛార్జీలు లేకుండా నగదు డిపాజిట్లు చేయవచ్చన్నారు. మెట్రోయేతర ప్రదేశాలలో ఏడు ఉచిత ఏటీఎం లావాదేవీలను పొందవచ్చని తెలిపారు. రూపే డెబిట్ కార్డ్పై ఆఫర్లను ఆస్వాదించవచ్చన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఇందులో భాగంగా ఖాతాదారులు నెలలో కనీసం రూ.500 విలువైన ఐదు యూపీఐ లావాదేవీలు ఫినోపే మొబైల్ యాప్ ద్వారా చేయడం గానీ, ఫినో భాగస్వామ్య బ్యాంకు ద్వారా కనీసం రూ.5000 ఒక సంవత్సరం ఫిక్స్ డిపాజిట్ చేయడం గానీ, ఖాతాలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకం క్రెడిట్ కావడం గానీ ఉండాలన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటి ఉన్నా ఖాతాలో రూ. వెయ్యి కన్నా తక్కువ బ్యాలెన్స్ ఉన్నా కనీస బ్యాలెన్స్ రుసుములు ఉండవన్నారు. గుల్లక్ (పిగ్గీ బ్యాంక్) ప్రాముఖ్యత కలిగినదని చెప్పారు.





# శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

## స్వామివారికి విశేష అలంకరణలు, పూజలు, అభిషేకాలు

అవనిగడ్డ. మేజర్ న్యూస్ : కార్తీకమాసంలో రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని దివిసీమలోని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగాయి. స్థానిక శివాలయంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణలు, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంక బాల శివ శంకర భగవాన్, వేకునూరు ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా శివ హోమ్ అనే నామ స్మరణతో దద్దరిల్లాయి. భక్తులు వేకువ జామనే ఆలయాలకు చేరుకొని కార్తిక దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయాల్లో భక్తుల శివనామస్మరణతో ఆధ్యాత్మిక శోభ వెల్లు విరిసింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించగా మిగిలిన దేవాలయాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు పర్యవేక్షించారు.



# రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ఎన్డీఏ కూటమి



నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్: రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి చుండూరి సుబ్బారావు అన్నారు. స్థానిక ఎం ఆర్ ఎం ఆర్ ఓ సురేష్ బాబు కి రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు రెండు లక్షల 45 వేల రూపాయలు ఉన్నది. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు ప్రస్తుతం ముగిసింది రవి సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోగలరని రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం గత ఐదు సంవత్సరాలు ఈ దశలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరుకు మీరు చేస్తున్న కృషి అభినందనీయం అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేల పైగా ఉన్నాయని అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీస మరమ్మతులు నోచుకోలేదని చెరువుల పునర్జీవానికి ముఖ్యమంత్రిగా మీరు దృష్టి సాధించగలరని వారు కోరారు 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. ఈ సీజన్లో రైతులకు అవసరమైన యూరియా అమ్మోనియా సల్ఫేట్ క్రూడ్ ఆయిల్ కొల్తార్ వాష్ ఆయిల్ గ్యాస్ తదితర ఉత్పత్తులను ఒక్కో ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది ఇటువంటి ప్రయోజనకరమైన ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో సెజుల పేరుతో పరిశ్రమలు ప్రాజెక్టుల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించినందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని వారు కోరారు రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వం మే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం సిపిఐ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంత రావు, నియోజకవర్గ కార్యదర్శి జిల్లేపల్లి తుఫాన్ బాబు, ప్రభాకర్ రామయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు



విజయవాడ మేజర్ న్యూస్ : జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి మోమిన్ మౌలానా అబుల్ కలాం వేశాధారణ అభినయంతో ఆకట్టుకున్నాడు. అన్నం ఆకలి ని తీరుస్తుంది.. అక్షరం అజ్ఞానాన్ని తొలగిస్తుంది అని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్, శ్రీలక్ష్మి, బాలాజీ, నాగుల్ మీరా, జానీ మియా, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## 'ఉషోదయ' ప్రధానోపాధ్యాయురాలికి డాక్టరేట్



విజయవాడ, మేజర్ న్యూస్ : శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో నిర్వహించే ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్గా బాధ్యతలు నిర్వహిస్తున్న యం.డి.నస్రీన్ ఆమె చేసిన పరిశోధనకు మహారాజా అగ్రసేన్ హిమాలయన్ గద్వాల్ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ డిగ్రీ పొందారు. "అనితా నాయర్, ఖలీద్ హొస్సేనీ నవలలలో మహిళా కథానాయికలు: స్త్రీవాద విధానం" అనే అంశం మీద ఇంగ్లీషులో తులనాత్మక పరిశీలన చేసి, థీసిస్ సమర్పించి, మహారాజా అగ్రసేన్ హిమాలయన్ విశ్వవిద్యాలయం ఉత్తరాఖండ్ నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నన్నపనేని మంగాదేవి, సహకార్యదర్శి జయశ్రీ, సీఏఓ యన్.దుర్గార ఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి అభినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఉద్దాన్ ఈవెంట్



నందిగామ, నవంబర్ 11, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్ పవారీ ఆధ్వర్యంలో ఉద్దాన్ ఈవెంట్ లో భాగంగా ఘనంగా ఫ్లవర్స్ ఫ్రూట్స్ యానిమల్ అరౌండ్ అజ్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఫ్రూట్స్ యానిమల్ ఫ్లవర్స్ వేషధారణలో విద్యార్థులు దర్శనమిచ్చారు. ఫ్రూట్స్ యానిమల్ ఫ్లవర్స్ వేషధారణలో శ్రీ చైతన్య విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ పవారి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి స్కూలు టీచర్లు పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999